# Inaugural Endowment Lecture of Prof. S.K. Rangacharya" on "Comparative Literature:Perspectives" by Dept.of English and Communications at Dravidian University

**తేది:05.09.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖాధ్యక్షులు ఆచార్య సిహెచ్.ఎ. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం భాషా భవనంలోని సెమినారు హాలులో వెబినార్ ద్వారా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాక్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ గారు వెబినార్ ద్వారా మాట్లాడుతూ... ఆంగ్లశాఖలో మొట్టమొదటి ప్రొఫెసర్ ఎస్.కె.రంగాచార్య ఎండోమెంట్ లెక్చర్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాజీ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాక్రిష్ణ సేవలను కొనియాడుతూ ఆయన ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి దేశ రాష్ట్రపతిగా ఎదిగిన క్రమాన్ని గుర్తు చేశారు.

ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల గారు మాట్లాడుతూ... సమాజంలో గురువుల స్థానాన్ని, ప్రాముఖ్యతను శ్రీ సర్వేపల్లి రాధాక్రిష్ణ గారు ఇనుమడింపజేశారన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనన్నారు.

ఆచార్య ఎస్.కె.రంగాచార్య ఎండోమెంట్ లెక్చర్ ద్రావిడ విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖలో స్థాపించేందుకు కృషి చేసిన డా.ఆర్.దైవదత్తం మాట్లాడుతూ... ఆచార్య ఎస్.కె.రంగాచార్య కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్.కె.రంగాచార్య కుటుంబం ఆంగ్ల శాఖలో ఎండోమెంట్ లెక్చర్ స్థాపనకు ఒకటిన్నర లక్ష రూపాయలు మరియు గోల్డ్‌మెడల్ ప్రధానం కోసం ఒకటిన్నర లక్ష రూపాయలు ద్రావిడ విశ్వవిద్యాలయానికి అందజేశారని అన్నారు.

ఈ వేడుకల్లో విశిష్ట అతిథిగా నెల్లూరు విక్రమసింహపురి విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య సి.ఆర్.విశ్వేశ్వరరావు వెబినార్ ద్వారా 'తులనాత్మక సాహిత్యం: దృక్కోణాలు' అన్న అంశంపై ఆచార్య ఎస్.కె.రంగాచార్య ఎండోమెంట్ లెక్చర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తులనాత్మక సాహిత్యం, రామాయణ, మహాభారతాల నుంచి మొదలై నేటి ఆధునిక సాహిత్యం వరకు ఎన్నో రకాల మార్పులకు నాంది పలికిందన్నారు. కేవలం ఆంగ్ల తులనాత్మక సాహిత్యమేగాక ప్రపంచంలోని వివిధ ప్రముఖ భాషల్లో కూడా రచయితలు తులనాత్మక సాహిత్యం వైపు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. ఈ సాహిత్య అధ్యయన ప్రక్రియ వలన మనుషుల్లో ఒక విశాల దృక్పథం ఏర్పడేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఏ రంగంలో నిష్ణాతుడైనా సరే సాహిత్యం పట్ల అభిలాష కలిగి వుంటే జీవితంలో పురోగమనానికి ఉపయోగపడుతుందన్నారు.

ఈ వేడుకల్లో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాసకుమార్, ఆంగ్ల శాఖ ప్రొఫెసర్ ఆచార్య బి.తిరుపతిరావు, ఆచార్య కె.శారద, డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి, వివిధ విభాగాల పీఠాధిపతులు, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**






ON THE OCCASION OF TEACHER'S DAY
DRAVIDIAN UNIVERSITY
PROF. S.K. RANGACHARYA ENDOWMENT LECTURE - 1 (WEBINAR)
Topic: Comparative Literature: Perspectives
By
Guest of Eminence
Prof. S.K. Rangacharya
Chief Guest
Prof. T. Anuradha
Hon'ble Vice- Chancellor i/c
Dravidian University, Kuppam
Prof.Ch.A.Rajendra Prasad
Head of the Department
Venue : Bhasha Bhavan
ALL ARE INVITED
Prof.T. ANURADHA
Prof.N.SUSHEELA




ON THE OCCASION OF TEACHER'S DAY
DRAVIDIAN UNIVERSITY
Department of English and Communications
PROF. S.K. RANGACHARYA ENDOWMENT LECTURE - 1 (WEBINA
Topic: Comparative Literature: Perspectives
Prof. S.K. Rangacharya
Prof.CH.A.RAJENDRA PRASAD
Prof.D.SRINIVAS KUMAR
Prof.T. ANURADHA
Prof.N.SUSHEELA
Dr.R.DYVADATHAM